
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

10వ పాఠం నవంబరు 29-డిశంబరు 5

# యధార్థవంతుడైన యెహోషువ

**సబ్బాతు మధ్యాహ్నము : నవంబరు 29**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 10:1-13; మత్తయి 2:15; యెహోషువ 1:1-3; అపొ.కా. 3:22-26; హెబ్రి 3:7-4:11; 2కొరింథి 10:3-5.**

**కంఠతవచనం : "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1కొరింథి 10:11).**

యెహోషువ గ్రంథములో పేర్కొనబడిన ఒక ప్రధానమైన వ్యక్తి యొక్క యదార్థ స్వభావము ఒక సామాన్యమైన మనిషికి మించినదిగా చిత్రీకరించబడినది. బైబిలులో ఆరంభము నుండి అంతము వరకు ఈ సూత్రమును పాటించినట్లు మనము చూడగలము. ఉదా: కానాను దేశము ఒక నూతన భూమి మీద శాశ్వత నిరీక్షణకు చిహ్నముగా కనిపిస్తున్నది. అదేవిధముగా భూమి మీద నెలకొల్పబడిన గుడారపు సేవ ఘనమైన యదార్థ సేవకు మాదిరిగా సూచిస్తుంది. "అయితే క్రీస్తు రాబోవుచున్న మేలుల విషయమైన ప్రధాన యాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్త కృత్యము కానిది అనగా ఈ సృష్టి సంబంధముగా కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైన గుడారము ద్వారా" (హెబ్రి 9:11).

అయితే ఇక్కడ వచ్చే ప్రశ్న ఏమిటంటే, భవిష్యత్తులో నెరవేరనైయున్న దానికి ఏవిధముగా యెహోషువ సూచించుచున్నాడు? బైబిలులో పేర్కొనబడిన ప్రస్తుత కాలమునకు చెందిన విషయాలు భవిష్యత్తులో సంభవించేవిగా అర్థము చెప్పుట లేక బోధించుట ఎంతవరకు సహేతుకము? నూతన నిబంధనలో పేర్కొనబడిన యదార్థ విషయాలలోను, అంత్యకాలమున సంభవించు సంఘటనలతోను యెహోషువా గ్రంథమును ముడిపెట్టుట ఏ బైబిలు సూత్రము అదుపు చేస్తుంది?

ఈ వారం మనము బైబిలులో ముందుగా సంభవించినట్లు చూపబడిన విషయాలు నిజానికి ఎప్పుడో తరువాత కాలములో సంభవించనైయుండగా అవి ఆ విధంగా జరుగుతాయనే నిరీక్షణతో చూచునట్లు ముందుగానే ఆ సమాచారమును బైబిలు మనకు అందిస్తుంది. ఆవిధముగా యెహోషువ గ్రంథములో యెహోషువ జీవితమును గూర్చి వివరించబడిన పరిచర్య భవిష్యత్తులో మెస్సియా చేయనైయున్న పరిచర్యకు సాదృశ్యముగా సూచిస్తుంది. పాతనిబంధన కాలములో పనిచేసిన యెహోషువకు మించిన నాయకుడుగా మెస్సియా తన పరిచర్యను మానవ జాతికి సంఘమునకు చేయనైయున్నాడనే విషయాలను గూర్చి నేర్చుకొనుటకు టైపాలజీ అనే శాస్త్రము సహాయపడుతుంది. దాని విషయమై మనము కొంత అధ్యయనము చేయనైయున్నాము.

– డిశంబరు 6, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 30

## బైబిలుకు సంబంధించిన ఛాయారూపమైన మాదిరిలను భూమిమీద దృష్టాంతములుగా ముందుగానే చదువుట (టైపోలజీ)

**బైబిలు సంబంధమైన "మాదిరులు" (టైప్స్) మరియు వాటిని సూచించే (పోలిన) ఛాయారూపమైన "దృష్టాంతములు" (ఏంటి టైప్)ను వివరించుటకు ఉదాహరణగా ఈ క్రింది వాక్యాలను చదువుడి (రోమా 5:14; 1కొరింథి 10:1-13; హెబ్రీ 8:5; 9:23). ఇట్టి అధ్యయనమును "బిబ్లికల్ పాలజీ' అని పిలుస్తారు.**

.............................................................................................

ఈ బైబిలు వాక్యాలు (టైప్) మాదిరి అనే పదమును గ్రీకు భాషలో (టైపోస్) లేక ఏంటి టైప్‌ను గ్రీకు భాషలో (ఎంటి టైపాన్) దృష్టాంతము అనగా (మాదిరిని పోలిన ఛాయారూపకమైన దృష్టాంతములు) ఉపయోగించి నూతన నిబంధన గ్రంథకర్తలు పాతనిబంధన వాక్యముతో నూతన నిబంధనకున్న బాంధవ్యమును వివరించే వారు. దాని అర్ధము ఆ గ్రంథకర్త యొక్క జీవితకాలమునకు గాని లేక భవిష్యత్కాలమునకు సంబంధించినదిగా గాని ఉండెడిది.

బైబిలు సంబంధమైన "మాదిరులు" (టైప్), దృష్టాంతములు (ఏంటీ టైప్) గూర్చి చదువుటను "టైపాలజీ" అని పిలుస్తారు. ఈ అధ్యయనములో ప్రత్యేకమైన వ్యక్తులను గూర్చి, సంఘటనలను గూర్చి లేక యేసును ముందు గానే ఊహించుకొని, ఒక భావమును ఆయన గూర్చి గ్రహించుట సాధ్యమవుతుంది. మాదిరి (టైప్) దృష్టాంతమునకు లేక సాదృశ్యమునకు సరిపోతుంది. మాదిరి అనబడే పరలోకమందున్న నిజమైన దానికి సరిపోవునట్లుగా దాని పోలికలో ఉన్న దృష్టాంతము ప్రతిబింబిస్తుంది. ఆకారములోనే కాకుండా దాని లక్ష్యము విషయములో కూడా అసంపూర్తిగా నెరవేరుస్తుంది. ఆ విధముగా బైబిలుకు సంబంధించిన మాదిరి దేవుని మనస్సులో లేక భావములోనే కాక, దైవ సంబంధమైన యదార్ధ రూపము ఉనికిలో ఉండి, భవిష్యత్తుకు ఒక రూపమును ఇచ్చుటకు దాని సేవలు (దృష్టాంతములుగా ఏంటీ టైప్ వలె) అందిస్తుంది.

ఏదో ఒక విషయాన్ని ప్రత్యేకముగా వెలుగులోనికి తీసుకొని వచ్చే ఉద్దేశముతో నూతన నిబంధన గ్రంథకర్తలు, వారికిష్టము వచ్చినట్లు కొన్ని పాతనిబంధన వాక్యాలను క్రొత్త నిబంధనలో పేర్కొనలేదు. పాతనిబంధనలో పేర్కొనబడిన మాదిరి క్రొత్త నిబంధన కాలములో నెరవేరకముందే దృష్టాంతముగా (ఏంటీ టైప్)గా నెరవేరబోవుచున్నదనే భావమును క్రొత్త నిబంధన గ్రంథకర్తలు వ్రాయడం జరిగింది. వారు వ్రాయునపుడు ప్రామాణిక ఆధారములను పొందుపరచిరి.

**పాతనిబంధనలో దావీదు ఏవిధంగా కనిపించాడో చూడండి. అటు తరువాత నూతన నిబంధనలో నెరవేరిన విషయాన్ని ముందుగానే పాతనిబంధనలో ఏవిధంగా తెలియచేసెనో చూడండి. ఈ ఉదాహరణ మాదిరి, 'దృష్టాంతములు' ఎట్లు పనిచేయునో అనే విషయమును గూర్చి ఏ పాఠములను నేర్చుకొనగలము?**

ఎ) దావీదు (కీర్తన 22:1, 14-18) : "నా దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? నన్ను రక్షింపక నా ఆర్తధ్వని వినక నీవేల దూరముగానున్నావు?" (కీర్తన 22:1).

బి) నూతన దావీదు (యిర్మియా 23:5; యెషయా 9:5,6; యెషయా 11:1-5). యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. రాబోవు దినములలో నేను దావీదునకు నీతి చిగురును పుట్టించెదను. అతడు రాజై పరిపాలన చేయును. అతడు వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును. భూమి మీద నీతిన్యాయములను జరిగించును.

సి) దృష్టాంతముగా దావీదు (యోహాను 19:24) "వారు దానిని గ్రహింపక అది ఎవనికి వచ్చునో అని దానికోసరము చీట్లు వేయుదుమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీకోసరము చీట్లు వేసిరి, అని లేఖనము, నెరవేరునట్లు ఇది జరిగెను. అందుకే సైనికులు ఈలాగు చేసిరి".

ఈ వాక్యములను చూచినప్పుడు లేఖనములలో "మాదిరి"లను గూర్చి కనుగొనుటకు పాతనిబంధనే మనకు అనేకమైన గుర్తులను అనుగ్రహించుచున్నది. "నేటి కాలమునకు అవసరమైన సత్యమును (2పేతురు 1:12) ముఖ్యముగా యేసు మరియు ఆయన పరిచర్యకు సంబంధించి, పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడిన వారై పాతనిబంధనలోనే 'ఆ మాదిరి'లను గూర్చి వ్రాయుట ద్వారా నూతన నిబంధన గ్రంథకర్తలు ఎత్తి వ్రాయగలిగిరి.

**సోమవారం** **డిశంబరు 1**

## మాదిరి మరియు దృష్టాంతము

బైబిలుకు సంబంధించిన "మాదిరి" (టైప్) ఏవిషయాలలో ముడిపడి ఉంటుందో అని బైబిలును వివరించేవారు స్వచ్ఛందముగా వారికి తోచినట్లు వ్యాఖ్యానించరు లేక ఆ విశేషమైన మాదిరి నూతన నిబంధన కాలములో లేక తరువాత కాలములో ఎప్పుడు నెరవేరినది అనే విషయాన్ని కూడా వారు నిర్ణయించరు. ఆ విధంగా బైబిలుకు సంబంధించిన 'టైపోలజీ' దాని పరిధిలో కొన్ని నియమాలను విధించి బైబిలే దానిని నియంత్రించే విధంగా ఉంటుంది తప్ప బైబిలు గ్రంథకర్తలకు గాని బైబిలు వ్యాఖ్యానకర్తలకు గాని ఉండదు.

అదే రీతిలో నూతన నిబంధన కూడా ఒక మాదిరికి (టైప్) దృష్టాంతముగా ఉన్న (ఏంటీ టైప్) దానియొక్క నెరవేర్పు ఎప్పుడు ఏవిధంగా అనే విషయాలు మూడు స్పష్టమైన దశలలో విశదపరచును.

1) క్రీస్తు యొక్క జీవితములో సంఘటనల యొక్క నెరవేర్పు
2) క్రైస్తవ సంఘము యొక్క అనుభవములో సిద్ధాంతపరమైన యాజకత్వ నెరవేర్పు
3) కడవరి కాలమునకు సంబంధించిన విషయాల నెరవేర్పు

బైబిలంతటిలోను ఇటువంటి మాదిరులు (టైప్) దృష్టాంతములు (ఏంటీ టైప్పు)ను

కనుగొనవచ్చును. బైబిలును అర్థము చేసుకొనుటకు, యేసును గూర్చి, రక్షణను గూర్చి, మనకున్న అంతిమ నిరీక్షణ గూర్చి దేవుని వాక్యము బోధిస్తున్న సత్యములను బైబిలు మనకు అందించుచున్నది.

**పాతనిబంధనలో పేర్కొనబడిన మాదిరులను గూర్చి చూడండి : ఇశ్రాయేలు ; ఇశ్రాయేలీయుల నిర్గమము, పరిశుద్ధ మందిరము. ఈ మూడు విషయాలు దృష్టాంతముల "ఏంటి టిప్‌కల్" మూడు దశలలో అనగా క్రీస్తు యొక్క జీవిత దశలో క్రైస్తవ సంఘము యొక్క యాజకత్వ అనుభవములో, కడవరి కాల సంఘటన విషయములో ప్రతి ఒక్కటి ఏవిధముగా నెరవేరినది?**

**1. ఇశ్రాయేలు**

ఎ) క్రీస్తు యొక్క జీవిత దశలో (మత్తయి 2:15)

బి) క్రైస్తవ సంఘము యొక్క యాజకత్వ అనుభవ దశలో (గలతీ 6:16)

సి) కడవరి కాల సంఘటనల దశ (ప్రకటన 7:4–8, 14).

**2. మహా నిర్గమము**

ఎ) క్రీస్తు యొక్క జీవిత దశలో (మత్తయి 2:19–21)

బి) క్రైస్తవ సంఘ యాజకత్వ అనుభవ దశలో (2కొరింథి 6:17)

సి) కడవరి కాల సంఘటనల దశ (ప్రకటన 18:4)

**3. గుడారము లేక పరిశుద్ధ మందిరము :**

ఎ) క్రీస్తు యొక్క జీవిత దశలో
(యోహాను 1:14; యోహాను 2:21; మత్తయి 26:61)

బి) క్రైస్తవ సంఘము యొక్క యాజకత్వ అనుభవ దశలో
(1కొరింథి 3:16,17; 2కొరింథి 6:16)

సి) కడవరి కాల సంఘటన దశలో
(ప్రకటన 3:12; 11:19; ప్రకటన 21:3; 21:22).

పరిశుద్ధ లేఖనాలకు ఒకే ఒక దేవుడు గ్రంథకర్తయై యున్నందున లేఖనాలలో వేర్వేరు భాగములున్నా, అవి ఒకదానితో ఒకటి ఏకీభవించిన స్థితిలో ఉంటాయి. బైబిలు నందున్న అన్ని విశ్వాస సూత్రములు ఒకదానితో ఒకటి కలిసి ఉంటాయి. ఒక్కొక్క వాక్య భాగముల వివరణలు మొత్తము బైబిలంతటికి భావముతో పొందికగా క్రమపర్చబడిన ఏకభావమునకు తోడ్పడును. పరిశుద్ధ వాక్యములన్నియు ఒకే అంశముగా ఇవ్వబడినవా అన్నట్లుగా కనిపించుటకు ఏకీభవించును" –రావోల్ డెడర్టెన్ సెవెంతు డే సంఘ వేదాంత పుస్తకము (హేగర్స్‌టేన్, ఎమ్.డి. రివ్యూ అండ్ హెరాల్డు పబ్లిషింగ్ అసోసియేషన్, 2000) పుట 65.

**బైబిలులోని కొన్ని వాక్యముల సముదాయము మీకు అర్థము కాని సమయములో మీరేమి చేస్తారు?**

మంగళవారం డిశంబరు 2

## మాదిరియైన యెహోషువ

**బైబిలుకు సంబంధించిన మాదిరులు మరియు దృష్టాంతములను గూర్చి అధ్యయనము చేసే 'టైపోలజీ' అనే విధానము ద్వారా మోషే మరియు యెహోషువ జీవితములలో ఉన్న అనేకమైన సమాంతర విషయముల యొక్క ప్రాధాన్యతలు ఏమిటి? (నిర్గమ 3:1,2; యెహోషువ 1:1-3; సంఖ్యా 13:1,2; యెహోషువ 2:1; నిర్గమ 3:5; యెహోషువ 5:15 చూడుడి)**

..........

మొదటి వారం పాఠములో కనుగొనినట్లు యెహోషువను ఒక నూతన మోషే రెండవ తరము జీవితమునకు చెందినవానిగా చూడటమే కాకుండా ఐగుప్తును విడిచినప్పటి నుండి వేసిన ప్రతి అడుగులో అనేక విషయాలు తిరిగి సంభవిస్తూ ఉండుట చూస్తున్నాము. మోషే దేవునితో వ్యక్తిగతమైన రీతిలో దేవునికి ఎదురుపడినట్లు యెహోషువా కూడా దేవుని ద్వారా ప్రత్యేక బాధ్యతను నిర్వహించుటకు వ్యక్తిగతముగా పిలుపును అందుకున్నాడు. మోషే మరియు యెహోషువాలయొక్క నాయకత్వము క్రింద ఇతర దేశ ప్రజలకు ఇశ్రాయేలీయులంటే భయము పుట్టుటయే గాక, ఇశ్రాయేలీయుల యొక్క పేరు ప్రతిష్టలు పెరిగినవి. ఇశ్రాయేలీయులు ఎఱ్ఱ సముద్రమును దాటవలసి వచ్చినపుడు మోషే నాయకత్వమును వహించెను. ఒక ఆశ్చర్యకరమైన రీతిలో చాలా దుర్లభమైన పరిస్థితిలో ఇశ్రాయేలీయులను యెహోషువ యొర్దాను నదిని దాటించెను. ఇద్దరు నాయకులు పస్కాకు ఉన్న ప్రాధాన్యతను గూర్చి గుర్తు చేయడం జరిగింది. మోషే నాయకుడుగా ఇశ్రాయేలీయులను నడిపించిన కాలములో 'మన్నా' కురవడము ఆరంభమైంది. అయితే యెహోషువ నాయకుడుగా ఇశ్రాయేలీయులను నడిపించిన చివరలో మన్నా పడుట ఆగిపోయింది. వారు ఇరువురు వేరువేరు సమయాలలో దేవుని సన్నిధిలో నిలువబడినప్పుడు వారు చెప్పులు విడువవలెనని ఆజ్ఞాపించబడిరి. వారిరువురు వారి చేతులను చాచినప్పుడు అది ఇశ్రాయేలీయుల యొక్క విజయమునకు సంకేతముగా నిలిచెను. మోషే వాగ్దాన భూమిని ఆయా గోత్రముల మధ్య విభజింపవలసియున్నదని మరియు 'ఆశ్రయ పురములను' ఏర్పాటు చేయవలెనని ఆదేశించెను. మోషే ఇచ్చిన ఆ దేశముల ప్రకారము యెహోషువ వాటిని నెరవేర్చెను. ఇశ్రాయేలు దేశమును ఉద్దేశించి వారు నాయకత్వము నుండి తొలగిపోయేటప్పుడు ఇద్దరు నాయకులు వారివారి సమయమందు వీడ్కోలు సందేశమును ఇచ్చిరి. వారు బాధ్యత నుండి విరమించే ముందు ఇశ్రాయేలీయులు దేవునితో చేసిన నిబంధనను తిరిగి మరొకసారి వారి చేత పునరుద్దరించెను.

**ద్వితియో 18:15-19; 34:10-12; యోహాను 1:21; అపో.కా. 3:22-26; 7:37 చదువుడి. మోషే ఒక ప్రవక్తగా తనను గూర్చి చేసిన ప్రవచనము నెరవేరునట్లు ఆయన స్థానమును ఎవరు భర్తీ చేసారు? ఆ పరిస్థితికి యెహోషువ ఏవిధంగా సరిపోయాడు?**

మోషే చేసిన ప్రవచనమునకు యెహోషువా యొక్క జీవితము కొంతవరకు నెరవేర్చెను (ద్వితియో 18:15,18) అయితే మోషే చేసిన ప్రవచనము యొక్క సారాంశమును బట్టి చూస్తే అది నెరవేరలేదు. కేవలం మెస్సియా మాత్రమే దానిని నెరవేర్చగలిగేవాడు. మెస్సియా తన తండ్రిని సన్నిహితముగాను అంతరంగికముగాను ఎరిగినవాడు. (యోహాను 1:14,18) మెస్సియా సత్యవంతుడు. యదార్థముగా దేవునిని బయలు పరచినవాడు (లూకా 10:22; యోహాను 14:6; మత్తయి 22:16) దేవుడు తన మాటలను ఆయన నోటను పలికించెను (యోహాను 14:24) అందుచేత రాబోవు మెస్సియాయైన యేసుకు, మోషే మరియు యెహోషువాలు జీవితాలు మాదిరి (టైప్)యై యున్నవి.

**దేవునితో మీరు నడచినపుడు మీ మధ్యన యేసు ఏ స్థానములో ఉన్నాడు? మీ యొక్క సంపూర్ణ క్రైస్తవ అనుభవమునకు యేసు పునాదిగా ఎందుచేత ఉండాలి? ఆయన మీకేమి చేసెను?**

**బుధవారం** **డిశంబరు 3**

**దృష్టాంతముగా (ఏంటీ టైప్‌గా) యదార్థమైన యెహోషువ**

యెహోషువ యొక్క వృత్తాంతమును 'టైపాలజీ' అనే పట్టకములో చూడవలసియున్నది. యెహోషువా చేసిన యుద్ధములు చారిత్రాత్మక సంఘటనలు, ఇశ్రాయేలీయుల చరిత్రలో ప్రాముఖ్యమైన సంఘటనలుగా నిలిచిపోయినవి. వారు వాగ్దాన దేశములో స్థిర నివాసము ఏర్పరచుకొనుటకు ఉద్దేశించబడిన యుద్ధములవి. శాంతియుత వాతావరణములో ఇశ్రాయేలీయులకు వారసత్వముగా పొందిన ఆ భూభాగములలో దేవుని ధర్మశాస్త్రము యొక్క నియమముల మీద ఆధారపడిన నూతన సమాజము స్థాపించబడుటకు దోహదపడే విధముగా అదంతయు దేవుని ప్రణాళిక ప్రకారము జరిగెను.

అటు తరువాత పాతనిబంధన గ్రంథకర్తలలో ఒకరైన యెషయా వంటి ప్రవక్త మెస్సియా చేయు పనిని అనగా ఆయన కూడా ఇంచుమించు "దేశమును చక్కబరచి పాడైన స్వాస్థ్యములను పంచి పెట్టుటకు నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితినని చెప్పెను" (యెషయా 49:8) ఇక్కడ గమనిస్తే యెహోషువా గ్రంథములో తరచుగా కనిపించే పద జాలమే ఇక్కడ కూడా వాడబడినది. ఇశ్రాయేలీయులకు పంచియిచ్చిన భూభాగమును గురించి యెహోషువ గ్రంథము వివరించుచుండగ, మెస్సియా ఒక నూతన యెహోషువగా వర్ణించబడినవాడై నూతన ఇశ్రాయేలీయులకు ఆధ్యాత్మిక స్వాస్థ్యమును పంచి పెట్టనైయున్నట్లు యెషయా గ్రంథములో చూస్తున్నాము.

**హెబ్రీ 3:7-4:11 చదువుడి. నూతన మోషే అయిన యెహోషువాయే, స్వయముగా యేసుక్రీస్తుకు ఒక మాదిరిగా ఉన్నట్లు నూతన నిబంధన ఏవిధంగా ధృవీకరించుచున్నది?**

నూతన నిబంధన గ్రంథకర్తలు యెహోషువా చేసిన పని వంటిదే యేసుక్రీస్తు తన పరిచర్యలో చేసినట్లు అనేక కోణాలలో నూతన నిబంధన గ్రంథకర్తలు వివరించెను.

అరణ్యములో ఇశ్రాయేలీయులు 40 సం॥లు తిరిగిన తరువాత వారితో పాటు యెహోషువ కానాను దేశములో అడుగుపెట్టెను. ఆవిధముగా యెహోషువాకు దృష్టాంతముగా ఉన్న యేసు, తన భూసంబంధమైన పరిచర్యను ఆరంభించుటకు ముందుగా 40దినములు అరణ్యములో గడిపెను. (మత్తయి 4:1–11; లూకా 4:1–13) ఆయన పరలోకములో చేయు పరిచర్యను ఆరంభించుటకు అరణ్యమనే ఈ భూమిమీది 40 దినములు గడిపిన తరువాత ఆయన ప్రవేశించెను (అపో.కా. 1:3,9–11; హెబ్రీ 1:2).

యోర్దాను నదిలో యేసు బాప్తిస్మము తీసుకొనిన తరువాత మత్తయి 3:13–17; మార్కు 1:9–11) సువార్త గ్రంథకర్తలు (కీర్తన 2:7 మరియు యెషయా 42:1)ని ఉదాహరిస్తూ మెస్సియాను గూర్చిన కీర్తన మరియు యావెహ్ అయిన యెహోవా దేవుని సేవకుడు అనుభవించిన శ్రమలను గూర్చి ఉదాహరించెను. (మత్తయి 3:17; మార్కు 1:11; లూకా 3:22) యేసు యొక్క బాప్తిస్మమునకు పర్యవసానముగా ఆయనను దైవ సంబంధమైన యుద్ధ వీరుడుగా చూపించబడుటయే గాక, మరణ పర్యంతము విధేయత చూపించిన ఆయన విశ్వాసము ద్వారా యుద్ధములలో పోరాడెను. యేసు యొక్క జీవితము సిలువ మీద ఆయన మరణము సాతానును వెళ్ళగొట్టెను. మన ఆధ్యాత్మిక శత్రువులపై విజయమును అనుగ్రహించెను. తన ప్రజలకు ఆధ్యాత్మిక విశ్రాంతిని అనుగ్రహించెను. విమోచింపబడిన వారికి స్వాస్థ్యము అనుగ్రహింపబడెను. (ఎఫెసీ 4:8; హెబ్రీ 1:4; 9:15).

**క్రీస్తు మనకు చేసిన దానిని బట్టి ఆయన యందు మనము విశ్రాంతి నొందుటకు సమర్థులమైయున్నామనగా అర్థమేమిటి? మన పక్షాన యేసు సాతానును ఓడించెను అనే హామీని మనమెట్లా పొందుకొనగలము?**

## గురువారం — డిశంబరు 4

## యెహోషువ మరియు మనము

**యెహోషువా ఒక 'మాదిరిగా' యేసుక్రీస్తు యొక్క పరిచర్యకు మించి క్రీస్తు దేహముగా పిలువబడే క్రైస్తవ సంఘ జీవితము యొక్క నెరవేర్పును సూచించుచున్నది. యెహోషువ నాయకత్వము క్రింద ఇశ్రాయేలీయులు పోరాడిన యుద్ధములు, క్రైస్తవ సంఘం ఎదుర్కొనే ఆధ్యాత్మిక పోరాటములకు సమానమని ఏ భావములో ముందుగానే తెలియపరచెను? క్రైస్తవ సంఘములు ఎదుర్కొనే ఆధ్యాత్మిక పోరాటములు ఇశ్రాయేలీయులు చేసిన పోరాటములకు ఏవిధముగా భిన్నముగా ఉంటాయి? (1తిమో 1:18; 2తిమో 4:7; ఎఫెసి 6:10–12; 2కొరింథి 10:3–5; అపో.కా. 20:32).**

నూతన నిబంధన గ్రంథకర్తలు యెహోషువ ఒక మాదిరిగా క్రైస్తవ సంఘమును సూచించుచున్నట్లు గుర్తించెను. క్రీస్తు దేహమైన క్రైస్తవ సంఘ సభ్యులు దుష్టశక్తులకు వ్యతిరేకముగా పోరాటమే చేయవలసియున్నను, వారు దేవుని యొక్క కృపను బట్టి ఆయన అనుగ్రహించు విశ్రాంతిని వారు ఆనందించెదరు (హెబ్రీ 4:9–11) మరియు వారు పొందే ఆధ్యాత్మిక

స్వాస్థమనబడే దీవెనలను వారు అనుభవిస్తారు. చివరిగా యెహోషువా "మాదిరి" ఏవిధముగా నెరవేరునని ఈ వాక్యాలు చెప్పుచున్నవి? (1పేతురు 1:4; కొలస్సె 3:24; ప్రకటన 20:9; ప్రకటన 21:3).

యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడ తరువాత చివరిగా యెహోషువా యొక్క 'మాదిరి' పరిపూర్ణముగా నెరవేరును (కడవరికాల సంఘటనల నెరవేర్పు).

యెహోషువ యొక్క జీవితములోని కొన్ని విషయాలు దేవుని యొక్క స్వభావమును ప్రతిబింబిస్తూ మెస్సియా యొక్క పరిచర్యను ముందుగానే సూచించుచున్నది. ఒక ప్రవచనము వలె అతని జీవితము మెస్సీయా స్వభావమునకు సూచనగా ఉన్నది.

నేడు మన విషయానికి వస్తే, మెస్సియా ఇప్పటికే అనగా ఇంతకు మునుపే వచ్చియున్నాడు (యోహాను 17:22) ఆయన చేసిన పరిచర్యను మనకు కూడా సొంతమవుతుంది (2కొరింథి 3:18) మనము ఎక్కువ యేసును గూర్చి ధ్యానిస్తామో, అంత ఎక్కువగా ఆయన స్వభావము యొక్క సౌందర్యమును ప్రతిబింబించగలుగుదుము. క్రీస్తుతో మనము అనుదినము నడచిన యెడల అది మనకు సాధ్యమయ్యే విధముగా ఒక పునాది వలె ఏర్పడును. ఈ కారణమును బట్టియే అనుదినము మనము దేవుని వాక్యములో సమయమును పెట్టవలెను. అవును ఆయనను చూచుట ద్వారా ఆయన వలె మనము మార్పు చెందుదుము.

**ఒక మాదిరియైన యెహోషువ ఇశ్రాయేలీయులను ఈవిధముగా ప్రశ్నించెను. "మీ పితరుల దేవుడైన యెహోవా మీకిచ్చిన దేశమును స్వాధీనపరచుకొనుటకు వెళ్లకుండా మీరెన్నాళ్ళ తడవు చేసెదరు?" (యెహోషువ 18:3) యెహోషువాకు దృష్టాంతముగా వున్న యేసు ఇదే ప్రశ్నను మిమ్మును. ఏవిధంగా అడుగును?**

## శుక్రవారం డిశంబరు 5

## అదనపు అధ్యయనము

క్రీస్తు ఈ లోకానికి అవతరించిన కాలమునాటి ప్రజలు ఆయన ఈ లోకములోనికి వచ్చిన పని యొక్క లక్ష్యము ఏమిటో అర్థము చేసుకొనలేకపోయిరి. మనుష్యుల యొక్క పారంపర్యాచారములు, వారనుసరించే సిద్ధాంతాలు, శాసనాలు లేక చట్టాలు వారిని కమ్మి వేయుట వలన దేవుడు వారికి ఏ సందేశాలు ఇవ్వాలనుకున్నాడో అది వారికి చేరలేదు. అవి వారికి అడ్డుగా నిలుచుట వలన వారి యొక్క అవగాహన శక్తిలోపించుటయే గాక యదార్థమైన మతమును వారు అనుసరించి జీవించలేకపోయిరి. అదే సమయములో క్రీస్తు అనే మానవుడు వారి మధ్య అవతరించినను యదార్థమును గ్రహించలేకపోయారు. వారు ఎదురుచూచిన మాదిరిలన్నియు ఛాయల రూపములో నెరవేరెను. దృష్టాంతములను వారు తిరస్కరించారు. వారు నమ్ముకున్న నిరుపయోగమైన ఆచారములకు ప్రాధాన్యతనిచ్చి వాటిని అంటి పెట్టుకొనిరి. దేవుని కుమారుడు రానే వచ్చాడు. అయితే ఆయన ఎప్పుడు వస్తాడని ఇంకా వారు గురుతులను అడుగుచున్నారు. "దేవుని రాజ్యము సమీపముగా ఉన్నది. మీరు మారుమనస్సు పొందుడి అనే వర్తమానమునకు జవాబుగా ఒక అద్భుత కార్యమును చేసి చూపిస్తే నమ్ముతామనే స్థితికి దిగజారిపోయారు. వారు రక్షకుని బదులు గురుతుల మీద వారి నమ్మకమును ఉంచెను.

వారి దిన చర్యలకు క్రీస్తును గూర్చిన సువార్త అడ్డుబండగా తయారైనట్లు భావించారు. గొప్ప శక్తివంతమైన కార్యములను చేయుట ద్వారా మెస్సియ్యా తన దైవత్వమును, రక్షకుడని నిరూపించుకోవాలని వారు కోరుకున్నారు. భూమి మీద శిథిలమైపోయిన రాజ్యములస్థానములో యేసుక్రీస్తు తన రాజ్యమును స్థాపించాలని వారు ఆశ పడ్డారు. విత్తనములు విత్తువాని ఉపమానములో క్రీస్తు తన రాజ్యమును స్థాపించాలని వారు ఆశపడ్డారు. విత్తనములు విత్తువాని ఉపమానములో క్రీస్తు తన జవాబును చూపించెను. దేవుని రాజ్యము బలపరాక్రమములతో స్థాపించబడేది కాదు గాని మనుష్యులలో ఒక నూతన హృదయమును, నూతన భావములను కలుగజేయుట ద్వారా, దేవుడు తన రాజ్యమును నెలకొల్పుటకు సిద్దపడెను" –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుటలు 34,35.

"క్రైస్తవ సంఘములో విశ్వాసులైన కాలేబు యెహోషువాలు అవసరమై యున్నారు. దేవునికి విధేయత చూపించుట ద్వారా దేవుడనుగ్రహించు నిత్యజీవమును పొందుటకు సిద్దముగా ఉండవలెను. పనివారు లేని కారణముతో మన క్రైస్తవ సంఘములు సేవ కుంటుపడిపోవుచున్నది. ఈ ప్రపంచమంతా మనము పనిచేయువలసిన పొలమైయున్నది. పట్టణాలలోను, పల్లెటూళ్ళలోను, ఖండాంతర సువార్త సేవకులు (మిషనరీస్) అవసరత ఉన్నది. పట్టణాలలోను, పల్లెటూళ్ళలోను తూర్పు దేశపు అన్యదేవతలను పూజించే మతము, మరియు విగ్రహారాధన చేయు మతములు ప్రోత్సహించబడుచున్నవి. నిజమైన సువార్త సేవ ఆత్మ సహాయముతో చేయాలనే నాయకుడు సువార్త సేవకులలో లోపించినది. నిజాయితీగల పనివారు మనకు అవసరమైయున్నారు. రండి. మాకు సహాయపడండి" అనే "విజ్ఞాపనను గౌరవించుటకు పనివారే కొదువుగా ఉన్నారు" ఎలెన్ జివైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 4, పుట 156.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మాదిరులు మరియు దృష్టాంతములు అనే బైబిలు సంబంధమైన టైపాలజీ మన పక్షమున యేసు యొక్క పరిచర్యను అర్ధము చేసుకొనుటకు ఎట్లు సహాయపడును?
2. మనము చేసే ఆధ్యాత్మిక పోరాటాలు కానాను మీద ఇశ్రాయేలీయులు సాధించిన విజయము వంటిదని ఏవిధంగా అనుకొనగలము? మన పోరాటాలు ఏవిధంగా వాటికి వేరుగా ఉన్నవి?
3. చివరికి యెహోషువా మాదిరి ఏవిధంగా నెరవేరిందో ధ్యానించుడి. మన అనుదిన పోరాటములో శ్రమ, మరణము లేని లోకము మన నిరీక్షణయైయుందని ఎట్లు తెలుసుకొనగలం?
4. యెహోషువా క్రీస్తు పరిచర్యను సూచించుట ద్వారా దేవుని స్వభావమును ప్రతిబింబించెను. మన జీవితంలో ఏవిధానాల ద్వారా యేసు స్వభావాన్ని ప్రతిబింబించగలము?

❋✶❋